RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 150 శుక్రవారం, మార్చి 28 2025 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

### మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో

# అంతులేని అవినీతి...?

" రియల్ ఎస్టేట్ రంగాన్ని అదునుగా చేసుకుని అమ్యామ్యాల మత్తులో కురుకుపోయిన మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్టార్...?
" ఆనాటి బ్రిటిషులు ప్రజలను దోచుకున్నట్లుగా గవర్నమెంట్ కు కట్టే పన్నుతోపాటు ప్రత్యేక పనులు వేస్తున్న మహబూబాబాద్ సబ్ రిజిస్టార్...?
" బ్రోకర్ల చేతిలో కీలు బొమ్మలా మారిన మహబూబాబాద్ సబ్ రిజిస్టార్
" పైసా ఫేక్ తమాషా దేఖ్ అన్నట్టుగా వ్యవహరిస్తున్న మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్టార్
" డాక్యుమెంట్ పరిశీలనతో పనిలేదు డాక్యుమెంట్ తెచ్చింది కస్టమరా లేక ఏజెంటా అనేదే ప్రాధాన్యతగా పని చేస్తున్న సబ్ రిజిస్టార్...?












**స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం , మార్చి 27 మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) :-** మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయం లో అంతులేని అవినీతి. రియల్ ఎస్టేట్ రంగాన్ని అదునుగా చేసుకుని అమ్యామ్యాల మత్తులో కురుకుపోయిన మహబూబాబాద్ సబ్ రిజిస్టార్. ఆనాటి బ్రిటిషులు ప్రజలను దోచుకున్నట్లుగా గవర్నమెంట్ కు కట్టే పన్నుతోపాటు ప్రత్యేక పనులు చేస్తున్న మహబూబాబాద్ సబ్ రిజిస్టార్. బ్రోకర్ల చేతిలో కీలు బొమ్మలా మారిన మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ కార్యాలయం అమ్యామ్యాల మత్తులో మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ పైసా ఫేక్ తమాషా దేఖ్ అన్నట్టుగా వివరిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ పరిశీలనతో పనిలేదు అది ఎలాంటి డాక్యుమెంట్ అయినా పర్వాలేదు అంతా మేం చూసుకుంటాం అన్న రీతిగా సబ్ రిజిస్టార్ డాక్యుమెంట్ తెచ్చింది కస్టమరా లేక ఏజెంటా అనేదే ప్రాధాన్యతగా పని చేస్తున్న రిజిస్టార్ అంతే కాదు వారిచ్చే నోట్ల కట్టనిబట్టి ఆ ఫైల్ డాక్యుమెంట్స్ లేకపోతే వాటికీ తగిన సలహాలు ఇచ్చి బాధితులతో తెప్పించేది పోయి వారే ఏజెంట్ ద్వారా డాక్యుమెంట్స్ సృష్టిస్తున్నారు అని విశ్వసనీయ సమాచారం తాను చెప్పిందే వేదం తాను చెప్పిందే రేటుగా రిజిస్ట్రేషన్ లపై చార్జెస్ పీడిత తాడీత ప్రజలపై వేసి గవర్నమెంట్ కట్టే పన్నుతో మాకేంటి మాకు కట్టాల్సిందే ఇవ్వాల్సింది ఇవ్వాలి అంతే అని ఆనాటి బ్రిటిషుల రిజిస్టర్లు ప్రత్యేక పన్నులు వసూళ్లు చేస్తున్నారు ఎవరైనా గట్టిగా మాట్లాడితే



దండనతో పని లేకుండా కర్ర ఇరగకుండా పాము సచ్చేలాగా డాక్యుమెంట్స్ లో లోపాలు చూపిస్తున్న రిజిస్టార్ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంబంధిత రిజిస్టర్ పై తగు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

**(వేచి చూడండి మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక )ఎపిసోడ్ 2 లో మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయం మరికొన్ని సంచలనాత్మక కథనాలతో )**

### కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

## ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు




**హైదరాబాద్,మార్చి27:**కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు– చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ–కై–÷–సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎకైసజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

### అక్రమ వలసదారుకలు

# ఇదేమీ ధర్మసత్రం కాదు

### ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,మార్చి27:** అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిసా _మని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారా లనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు.



### ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

#### సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,మార్చి27:** తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అప్పులపై లెక్కలతో సహా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కడిగిపారేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడే నాటికి రాష్ట్ర అప్పు 72,615 కోట్లు–. ఇతర కార్పొరేషన్ల అప్పు రూ. 16,900 కోట్లు–. ఇతర గ్యారెంటీల కింద తెచ్చిన అప్పులు రూ. 5000 వేల కోట్లు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా

## ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్



**హైదరాబాద్,మార్చి27:** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ–ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ. 15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ. 500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు – నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు.

### 2027 నాటికి పోలవరం పూర్తి పనులు

#### సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సిఎం చంద్రబాబు హెచ్చరిక



**ఏలూరు,మార్చి27:** ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వా సితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టక ముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు– జమ చేశామని తెలిపారు..

# భావవ్యక్తీకరణలో బాగమే సీనియర్ జర్నలిస్ట్ గంగన్న అరెస్టు

**పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీ పై వార్త ప్రచురించడం నేరంగా భావిచండం అప్రజాస్వామికం.**

**ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి.**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**గత 40 సంవత్సరాలు గా జర్నలిజం వృత్తిలో నీతి, నిజాయితీ విలువలకు మరో పేరుగా నిలిచిన కామారెడ్డికి చెందిన ఒక ప్రముఖ జర్నలిస్టు గంగన్న ను గురువారం రోజు జూకల్ పోలీసులు అక్రమ అరెస్టుకు గురిచేయడాన్ని ఐ.ఎఫ్.టి.యు.జాతీయ కార్యదర్శి షేక్ షావలి పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బుధవారం రోజు ఒక పాఠశాలలో పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్ ద్వారా ప్రచురించినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నేరంగా పరిగణించి, గంగన్నను ఉదయం తన నివాసం నుండి భయటకు తీసుకెళ్ళారని, ఈ క్రమంలో కుటుంబ సభ్యులు అడ్డుతగిలారని అన్నారు. ఒక విషయంపై మాట్లాడడానికి మాత్రమేనని, అలా భయటకు వెళ్ళి టీ త్రాగి పంపిస్తామని జూకల్ పోలీసులు కుటుంబ సభ్యులను నమ్మించేలా వ్యవహరించేలా చేశారని అన్నారు. ఆతర్వాత బలవంతంగా తమ అదుపులోకి తీసుకొని, అరెస్టుకు గురిచేయడం లాంటి చర్య ప్రతిక స్వేచ్ఛ, స్వతంత్రాలపై, భావవ్యక్తీకరణపై జరిగిన దాడిలో బాగంగా జరిగిన అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఇప్పటికైన పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీపై విచారణ జరుపకుండా, వాస్తవాలను సేకరించి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేలా వ్యవహారించిన ఒక జర్నలిస్టును ప్రశంసించాలని కానీ,అందుకు విరుద్ధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు వత్తాసుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటయిన విషయం.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దగా తేడాలేదని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పక్షాన నిలబడి, ఎందరు, ఎన్నిరకాల బెదిరింపులకు పాల్పడిన అదరలేదు,బెదరలేదుఅని గుర్తుచేశారు. నేడు పేపర్ లీకేజీ పై ఇలా కక్ష్యాపూరితమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదంటే? దీని వెనుక పెద్ద కుట్ర కోణమే దాగుందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఒక పత్రికకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ, నిజామాబాద్, జూకల్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి మాఫియా దందాలపై వార్తలు సేకరించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజల ముందుకు తేవడం గిట్టని కొందరు అవినీతి అధికారులు, మాఫియా దళారుల పన్నాగంలో బాగంగా, పదవ తరగతి లీకేజీని ఒక కారణంగా చూపి, అతని నైతికతను, విలువలను దెబ్బతీసే కుట్రలో బాగమే పోలీసులను ఉసిగొ ల్పారని ఆరోపించారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, గంగన్నను విడుదల చేయాలని షేక్ షావలి డిమాండ్ చేశారు.

# ఆర్టిసి కార్మికుల సేవలు ప్రశంసనీయం....

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ఆర్టిసి సిబ్బందికి ఆర్థిక ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజల జీవన వ్యవస్థ సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయమనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు.గురువారం ఖమ్మం బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో ప్రజలకు సేవలు అందించే ఆర్టిసి కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు చాలా సేవలను ఆర్టిసి కార్మికులు అందిస్తున్నారని, వీరి కృషి ఫలితంగా నేడు విద్యార్థులకు విద్య, మహిళలకు ఉపాధి అవకాశాలు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుతున్నాయని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడి పని చేస్తున్నారని, ప్రస్తుత వేసవి కాలంలో వారికి ఉపయోగపడే విధంగా జిల్లా యంత్రాంగం తరుపున 650 బాటిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఆర్టిసి కార్మికుల పిల్లల చదువులు, డిపోలో ఇతర సౌకర్యాలు,ఇబ్బందులను తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.సమాజంలో మనం ఎంత బాగా పని చేసినా గుర్తింపు రాదని, మనం లేని సమయంలో లోటు బాగా తెలుస్తుందని, అటువంటి విభాగాల్లో ఆర్టిసి ఒకటని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను డిపో మేనేజర్ కు అందించాలని, జిల్లా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఆర్టిసి కార్మికులందరికీ ఫైనాన్షియల్ ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రత్యేకంగా పంపి శిక్షణా తరగతులు ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. మహిళా కండక్టర్లు, సిబ్బందికి మార్గ మధ్యంలో ఉన్న అవసరమున్న చోట పెట్రోల్ బంక్ లలో ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్, మెకానికల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, డిపో మేనేజర్ దినేష్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉగాది మహొత్సవాలు





**సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు...ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు ద 03 డ్రోన్ కెమెరాల వినియోగం....**

**ట్రాఫిక్ నియంత్రణకు 15 బ్లూ కోట్స్ వాహనాలు 10 రక్షక్ వాహనాల ఎర్పాటు....**

**సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వాహనాల తొలగింపునకు టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు....**

**నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**

**శ్రీశైలం మార్చి 27( మన ప్రజా ప్రతినిధి ):**నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహొత్సవాల సంధర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేయడం జరిగింది.శ్రీశైలం శిఖరం వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం,రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 15 బ్లూ కోర్ట్ వాహనాలను మరియు 10 రక్షక్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనాలు నిరంతరం మూవింగ్ చేస్తూ ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందిముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.ఏదైనా సాంకేతిక కారణం వల్ల నిలిచిపోయి ట్రాఫిక్ అడ్డంగా ఉన్న వాహనాలను తొలగించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా సిబ్బందితోపాటు ఇద్దరు డిఎస్పీ లతోపాటు 12 మంది ఇన్స్పెక్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

# ఉగాదికి ముందే చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలి

**సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఉగాది కంటే ముందే ఇందిరమ్మ చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్ ముందు చేయూత లబ్ధిదారులైన రెడ్డిపల్లి బిక్షం, పోలగాని లచ్చయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... నెల పూర్తికావస్తున్నా ఇంతవరకు చేయూత పెన్షన్ను సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయలేదని, రాష్ట్రంలో అనేక జిల్లాలకు నిధులు విడుదల అయినప్పటికీ సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయా%శీ%లో ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు పెన్షన్లు అందించే వాళ్ళని ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు అంతా కూడా నెల చివరికి వచ్చినప్పటికీ కూడా పెన్షన్లకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించారని, కనీసం ఈ ప్రభుత్వ మైనా వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తే గత ప్రభుత్వం మాదిరిగారే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి సహా ప్రతినెల ఒకటో తేదీన లక్షలాది రూపాయల జీతాలు తీసుకుంటూ,,, దివ్యాంగులు వయోవృద్ధులు వితంతువులకుఇచ్చే ?2,000 పెన్షన్ లు ఇవ్వకుండా నెల చివరిదాకా వారిని అరిగోసపెడుతున్నారని ఇది ప్రభుత్వాలకు తగదు అని ఆయన హితవు పలికారు. గత ఎన్నికల సందర్భం లో చేయూత పెన్షన్లు రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ ఎర్రటి ఎండల్లో ప్రతిరోజు వయోవృద్ధులు వికలాంగులు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని, అందువల్ల ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించే ప్రక్రియ తెలంగాణలో కూడా చేపట్టాలని ఆయన కోరారు

# దిశదిన కర్మ కు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి, 27:**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు అబోతుపల్లి కి చెందిన పొందేటి యాదగిరి అప్పులబాధతో, ఆర్థిక సమస్యలతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని భార్య మహేశ్వరికి తనకు తోచిన సహాయంగా దశదినకర్మకు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం ను మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, చందాయిపేట తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాము, గుడిసె సిద్ధిరాములు, పోడేటి స్వామి తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయాలి

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయడానికి టీచర్స్ నుంచి మొదలుకొని ప్రొఫేసర్ వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎన్ బి ఎం ఐ జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్ కోరారు. మెడికల్ కాలేజీలు ఓపెన్ చేశారు కానీ ఎక్కడ బోదనా సిబ్బందిని నియామకం చేయలేదని ఆవేదన చెందారు. ఇంజనీరింగ్ విద్యకూడా సరిగాలేదని ఆవేదనచెందారు. ఫిన్లాండ్,డెన్మార్క్, కెనడా దేశాలలో విద్యను బలో పేతం చేసినట్లు మనం చేయాలని సూచించారు. విద్యారంగం నుంచి వచ్చినవారిని విసిలుగా నియమించాలని ఐఎఎస్ఐను విసిలుగా నియామకం చేయడం తగదని అన్నారు.కేజీ టు పీజీ వరకు ఉచితంగా విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రవిరాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.

# ఇఫ్తార్ విందుకు అధికారులు, సదర్ లు అన్ని ఏర్పాట్లు చేయాలి

**రేపు చేగుంట జామ మస్జీద్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**





**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 27 :**చేగుంట పట్టణంలోని ఉన్న జామ మసీదు వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల మార్చి 28 రోజున ఇఫ్తార్ విందు కు అన్ని ఏర్పాట్లు చేయాలని చేగుంట, తాసిల్దార్ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. చేగుంట లో పట్టణంలో వద్ద ఇఫ్తార్ విందు కోసం చేస్తున్న ఏర్పాట్లను చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులతో తాసిల్దార్ చర్చించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఇఫ్తార్ విందుకు మండల లోని ముస్లిం, సోదరులు, పట్టణంలోని ముస్లింలందరూ తరలి రావాలని కోరారు. . ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట పట్టణ సదర్ షకీల్, మొహమ్మద్ అలీ, రహీముద్దీన్ , ముజామిల్, స్టాలిన్ నర్సిములు, మోహన్ నాయక్, బాస రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఓట్ల కోసం మోదీ రంజాన్ తోఫా పథకం

**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాముద్దీన్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 27:**ఈ ఏడాది చివర్లో బీహార్ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం ఓట్లను దండుకోవాలనే కుటిల లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ సౌగాత్ ఏ మోదీ పేరుతో 32 లక్షల మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించే పథకానికి శ్రీకారం చుట్టారని దుబ్బాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాముద్దీన్ గురువారం నాడు ఒక ప్రకటనలో దుయ్యపట్టారు. గత 10 యెండ్లలో మోదీ ప్రభుత్వానికి రంజాన్ పండుగ కాన రాలేదా అని ప్రశ్నించారు. ముస్లింలను విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజిక పరంగా తొక్కిపెట్టడానికి 2022 నుంచి ప్రీ -మెట్రిక్, పోస్ట్ - మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్ బేస్డ్ ఉపకార వేతనాలను రద్దు చేసి పేద ముస్లింల నోటిలోని కూటిని లాక్కొన్నారన్నారు. దీంతో పాటు అబుల్ కలాం ఫెలోషిప్ ను కూడా రద్దు చేసారన్నారు. అదేవిధంగా వక్ఫ్ సవరణ బిల్లుకు శ్రీకారం చుట్టారని . తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని బహిరంగంగా ప్రకటించిన మోదీ, అమిత్ షాలకు ఈనాడు ముస్లింలు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల కన్నా, ముస్లింల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని జాతీయ స్థాయిలో పలు కమిషన్లు తమ నివేదికలలో పేర్కొన్నపటికి, వాటన్నింటినీ పెడచెవిన పెట్టి ముస్లింలను అణగతొక్కే ఆలోచనలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. నిజంగా ముస్లింల పట్ల ప్రేమ ఉన్నట్లయితే విద్యా, ఉద్యోగ రంగాల్లో ముస్లింలకు తగు ప్రాతినిధ్యం కల్పించే విధంగా చట్టాలు అమలు చేయాలని, రంజాన్ తోఫాలతో ముస్లింల స్థితిగతులు మారవని, మోదీ తోఫా ఇస్తేనే పండుగ చేసుకొనే స్థితిలో దేశంలో ముస్లింలు లేరని అన్నారు.

## ఏపీలో రిజిస్ట్రేషన్ శాఖలో కీలక మార్పులు..



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:**ఇక ఆఫీస్ బయట పడిగాపులు అవసరం లేదు...ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది.ఇక నుంచి రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిరీక్షించే అవసరం లేకుండా ముందుస్తుగా స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయనుంది. మొన్నటి వరకు భూముల రిజిస్ట్రేషన్ కోసం వెళ్తే గంటల తరబడి వెయిటింగ్ చేయాల్సి వచ్చేది.అయితే ఇప్పుడు వెయిటింగ్ చేయకుండా రిజిస్ట్రేషన్ సమయానికి వెళ్తే సరిపోతుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సదుపాయం అమల్లోకి రానుంది.

## బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు అరెస్టు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చి27:**గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులుగా పని చేసిన తమ పెండింగ్ బిల్లులను,వెంటనే చెలించాలి అని అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన క్రమం లో మాజీ సర్పంచ్ లను,సత్తుపల్లి పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా,పెండింగ్ బిల్లులు రాక,చాలా మంది మాజీ సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారు అని,అయినా కాంగ్రేస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అని సర్పంచ్ లు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పెండింగ్ బిల్లులను చెలించాలి అని సత్తుపల్లి మండల సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్నారు. సత్తుపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మందపాటి శ్రీనివాస్ రెడ్డి,రామనగరం వేల్పుల కళావతి,కాకర్లపల్లి కంచర్ల రమాదేవి,సిద్ధారం సాధు ఉదయలక్ష్మి,సదశివునిపాలెం మందపాటి. సరస్వతీ, రామగోవిందపురం బెతిని శ్రీనివాసరావు,నారాయణపురం దేసిరెడ్డి రంగారెడ్డి రుద్రాక్షపల్లి పూచి చిలకమ్మ పాకలగూడెం దుగ్గిరాల వాణి,రేగళ్లపాడు వడ్డంగి విజయ ఉన్నారు.

## కే.పి.ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా రంజాన్ వేడుకలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చి27:** పట్టణంలోని కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా గురువారం రంజాన్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, వివిధ వేషధారణలో వారిని అలంకరించి, ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి, వారితో పాల్గొని రంజాన్ వేడుకలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులుగా ఉపవాసం ఉండి,దీక్ష చేయడం వలన ప్రతి మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, రంజాన్ పండుగ విశ్వ మానవ కళ్యాణానికి దోహదపడుతుందని, క్రమశిక్షణ,ఆత్మ నియంత్రణ, ధర్మము,త్యాగము,నిష్ట ఓపిక,న్యాయము, మొదలగు పవిత్రమైన గుణములు అలవాడతాయని అన్నారు. అనంతరం పిల్లలకు ఉపాధ్యాయులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు జానీ, షాజిదా,జాన్ బి, బి బి జాన్, నాగూర్ బి, రజియా ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆదిమూల శ్రీనివాసరావు దశ దిన కర్మ కు హాజరైన కల్లూరు కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 27:**మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడు ఆదిమూల శ్రీనివాసరావు దశ దిన కార్యక్రమం మధిరలో ని ఆయన స్వగృహము నందు జరిగిన కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కల్లూరు మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి ఆదిమూల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి పార్లమెంటు రహదారి సమస్యలకి పరిష్కారం చూపండి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తిరుపతి ఎంపీ గురుమూర్తి బేటీ**
**త్వరలోనే తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం - గడ్కరీ హామీ**

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి పార్లమెంటు పరిధిలోని జాతీయ రహదారులకు సంబందించిన సమస్యలు, ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖా మాత్యులు నితిన్ గడ్కరీతో బేటీ అయ్యారు.ఈ సందర్భంగా నాయుడుపేట, తూర్పు కనుపూరు జాతీయ రహదారి -71లో ప్యాకేజ్ 4, వరగలి క్రాస్, తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ ప్యాకేజ్ 2లో సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు మంజూరు చేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ కోరారు. ఈ రహదారుల్లో రూపొందించిన అండర్ పాస్ ల డిజైన్ కారణంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పొలాలలో రహదారులు నిర్మిస్తున్నందున వారికి కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. రైతులు ప్రదానంగా రహదారికి ఒక వైపు నుంచి మరో వైపుకు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలిచేందుకు, వ్యవసాయ సామగ్రిని తీసుకెళ్ళేందుకు అనువుగా సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు అవసరం అని ఆయనకి వివరించారు. ఆయా ప్రాంతాలలో రైతులు చేపట్టిన ఆంధోళన కార్యక్రమాల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సర్వీసు రోడ్లు, అండర్ పాస్లు కావాలని రైతులు అందించిన వినతి పత్రాలతోపాటుగా సమగ్రమైన వివరాలను ఆయనకు అందజేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ ఈ రహదారులకు సంబంధించి మరోసారి పరిశీలన చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని అదికారులను ఆదేశించారు.తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా డిజైన్ లలో స్వల్ప మార్పుల కారణంగా ఆలస్యమైనదని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారని ఎంపీ తెలియజేశారు. రేణిగుంట, నాయుడుపేట మధ్య జాతీయ రహదారిపై నుండి సర్వీసు రోడ్లకు ప్రవేశం లేదని, ప్రస్తుత డిజైన్ స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉందని ఆయనకి వివరించారు. అలాగే ఈ రహదారిపై శ్రీకాళహస్తి నుండి ముచ్చువోలు, వెంకటగిరిల




రోడ్డును కలిపేందుకు యాక్సెస్ రోడ్డు, చావలి నుండి గుగ్రపుతోట జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, చిల్లకూరు నుండి గుగ్రపుతోట వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని అభ్యర్థించారు.

## వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు.వేసవి కాలం



దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక



లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి : చేబ్రోలు జర్నలిస్టులు

**చేబ్రోలు, మార్చి 27 (మన ప్రజా ప్రతినిధి):** వార్త, కథనాల ప్రసారాల నేపథ్యంలో సీనియర్ పాత్రికేయుడు రెడ్డి గంగాధర్ కు గుంటూరు జిల్లా, చేబ్రోలు గొల్లపాలెంకు చెందిన మారెళ్ళ వెంకటేశ్వరరావు, మారెళ్ళ సత్యనారాయణ నుండి ప్రాణహాని ఉందని విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రక్షణ కల్పించాలనిఎమ్మార్వో శ్రీనివాస శర్మకు స్థానిక విలేకరులు గురువారం ఫిర్యాదు చేశారు.కాగా నిందితులపై సోమవారమే చేబ్రోలు పోలీస్ స్టేషన్ కు రెండు ఫిర్యాదులు వెళ్లాయి. కేసు నమోదు జాప్యంపైనిందితుల నుండి ప్రాణహాని ఉన్నందున దర్యాప్తు వేగవంతం చేసి నిందితులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్వోకి ఇచ్చిన ఫిర్యాదులో స్థానిక విలేకరులు పేర్కొన్నారు. అయితే నిందితులపై చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఇప్పటికే పలు కేసులు నమోదయి ఉన్నాయి వారికి నేర చరిత్ర ఉందని చెప్పడానికి ఈ కేసులే దర్పణం పడుతున్నాయి.ఈ ప్రమాదకర పరిస్థితుల దృష్ట్యా సీనియర్ పాత్రికేయుడు గంగాధర్ కు రక్షణ కల్పించాలని చేబ్రోలు పోలీస్ స్టేషన్ (ఎస్ హెచ్ ఓ) స్టేషన్



హెడ్ ఆఫీసర్ వెంకటకృష్ణకు తోటి పాత్రికేయులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. కాగా అతను ఇతర విధులలో ఉన్న కారణంగా అందుబాటులో లేరు. దీంతో అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందికి ఫిర్యాదును ఇచ్చారు.బాధితులు ముందు రోజు ఫిర్యాదిస్తే తమపై ఫిర్యాదు వెళ్ళిందని తెలుసుకొని నిందితులు తీరుబడిగా మరుసటి రోజు సాయంత్రం ప్రతిగా ఫిర్యాదు చేయడం గమనార్హం.కేవలం కేసు నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే ఓ తప్పుడు రిపోర్టును ప్రతిగా ఇచ్చినట్లు తేటతెల్లమవుతుంది.ఇదిలా ఉంటే ఫిర్యాదులోని నిందితులతో వ్యాపార లావాదేవీలు, సాన్నిహిత్యం ఉన్న అధికార పార్టీకి చెందిన ఓ చోట మోటా నాయకుడు తనకున్న పలుకుబడితో కేసు నమోదుకు అడ్డుపడుతున్నాడని. అంతేగాక నిందితులతో ఒ తప్పుడు రిపోర్టును ఇప్పించి తెరవెనక మంతనాలు జరుపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని సమాచారం. ఇతని పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోకుంటే చట్టంలో పారదర్శకత లోపిస్తుంది. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. నిత్యం ప్రజా సమస్యలపై అక్షరాల రూపంలో పోరాటం చేసే పాత్రికేయులకే సమాజంలో రక్షణ కరువైతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## మద్దూరు మండలం లో ఉన్న రెండు గ్రామాలను చేర్యాల మండలంలో కలుపుతూ ఉత్తర్వులు

**సంబరాలు చేసుకున్న అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామ ప్రజలు**

**మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండల కేంద్రంలోని అర్జున పట్ల, కమలాయపల్లి, గ్రామంలో సంబరాలు చేసుకున్న గ్రామ ప్రజలు అర్జున్ పట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది గత నలభై సంవత్సరాలుగా చేస్తున్న పోరాటనికి ఫలితం దక్కింది కాంగ్రెస్ గవర్నమెంట్ ఈరోజు అర్జున్ పట్ల మరియు కమలాయపల్లి గ్రామాలను మద్దూర్ మండలం నుండి చేర్యాల మండలంలో కలుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు అందుకుగాను మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ జిల్లా డిసిసి మరియు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది









ఇట్టి కార్యక్రమానికి మద్దూరు మండల్ ఎక్స్ జెడ్పిటిసి గిరికొండల రెడ్డి,చేర్యాల మండల ప్రెసిడెంట్ కొమ్ము రవి, పిఎస్సి చైర్మన్ కృష్ణ, మరియుచేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగపాక కుమార్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

## చేర్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలో గ్రామం అభివృద్ధి కోసం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంజూరు చేయించిన రూ.5 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులు మండల అధ్యక్షుడు కొమ్మురవి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్, ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కొమ్ము రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తుందని అలాగే చేర్యాల మండల కేంద్రంలో





అన్ని గ్రామాలకు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశారని అన్నారు మా నాయకుడు ప్రతాపరెడ్డి జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేపిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్, మాజీ ఉపసర్పంచ్ చాంద్ బి, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం







**వచ్చే డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులన్ని పూర్తి**
**రాష్ట్ర సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెకు ్టలను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటు చేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు.హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగు నీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు, యశస్విని రెడ్డి లతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రులు,ఎమ్మెల్యే లు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్లు, అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని అన్నారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండ లోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన 15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ, అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నామని,కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి ఈరోజు విజయవంతంగా నీటి పంపింగ్ను చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 600 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలను ఇందిరమ్మ ప్రభుత్వం మరింత సస్య శ్యామలం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మన ప్రజా ప్రతినిది:**వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభ తరమైన మార్కెట్ అందుబాటు లో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈలాంటి రైతు ఉత్పాదక మేళాలు రైతుల్లో కొత్త అధ్యాయానికి బాట పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు.మండలాల్లో కూడాఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్ పి ఓ లు అభివృద్ధి సాధించాలన్నారు.పర్యావరణాన్ని పరి రక్షించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించేలా ఒక ఎఫ్ పి ఓ తయారు చేసిన టీ కప్పుల మాదిరిగా వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణ చేయాలని అన్నారు. రైతు ఉత్పాదక సంస్థల ద్వారా రైతులు ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేసుకోవాలన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ 2025 కు తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లాలకు చెందిన 40 కి పైగా ఎఫ్ పి ఓ లు, వ్యవసాయ అనుబంధ శాఖలు 10కి పైగా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. సాంకేతికత బదిలీలో భాగముగా వివిధ విషయ నిష్ణాతులు ఎఫ్ పీ ఓ లకు రైతు ఉత్పత్తి దారు సంఘాల స్వావలంబన, వ్యవసాయ అనుబంధ రంగాలలో పాటించవలసిన మెలకువలు,వివిధ రుణ సదుపా యలపై అవగాహన, బ్యాంకు లింకేజ్, విభిన్నతతో, వైవిధ్యంగా ఎఫ్పీవోలు చేపట్టవలసిన కార్యక్రమాలు, కార్యచరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి పథకాలు వాటి సద్వినియోగం, వివిధ శాఖలకు చెందిన విషయ నిష్ణాతులతో అనుసంధానం తదితర అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది.జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి సంగీతలక్ష్మి, సంఘటితంగా నిర్వర్తించవలసిన కార్యక్ర మాలు, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయం పౌల్ట్రీ, పశువుల మరియు గొర్రెల పెంపకం పైన.. ..ఆపేడ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు ఎగుమతి తదితర అంశాలపై, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ శరత్ బాబు, విత్తన ఉత్పత్తి, వివిధ లైసెన్సులు పొందే ప్రక్రియ, హిందుస్థాన్ ఇండియా లిమిటెడ్, వెంకట సుధాకర్ సురక్షిత పురుగు మందుల వాడకంపై అవగాహన, సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ శ్రీనివాస్ మార్కెటింగ్ లింకేజీ పైన అవగాహన, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఉమా రెడ్డి, వ్యవసాయ సాగులో అధునాతన పద్ధతులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వరంగల్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి వాణిజ్య అంశాల పైన,... కరాని రాజేష్, ఎండుమిర్చి ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతుల పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ మేళలో వివిధ ఏఫ్ పీ ఓలు 40 స్టాళ్ళు ఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందించడంతో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతి నిధులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు కలెక్టర్ ప్రదానం చేశారు.ఈ మూడు రోజుల మేళాలో సుమారు 40 ఎఫ్.పి.ఓలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని, విక్రయించాయని,దాదాపు 2500 మంది రైతులు ఈ మేళను సందర్శించారు. సుమారు లక్షన్నర రూపాయల ఎఎఫ్ పీఓల ఉత్పత్తులు స్టాళ్లలో అమ్మకం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి (డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్) రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కో..ఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జామి మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా దయానంద్

**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ మార్చ్ 27:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జామే మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని రోజా (ఉపవాసాలు) పాటిస్తున్నటువంటి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ,వారితో కలసి విందులో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. ఈ సందర్భంగా రంజాన్ పవిత్ర మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో రోజా ఉపవాసాలు పాటిస్తూ ఉన్నటువంటి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు .భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమున్నటువంటి లౌకిక దేశమని, ఇఫ్తార్ విందులు లౌకిక దేశానికి మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ,జామే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా, ఉపాధ్యక్షుడు షేక్ యూసఫ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు చల్లగుల్ల కృష్ణయ్య చల్లగుల్ల నరసింహారావు ఉడతనేని అప్పారావు, గ్రాండ్ మౌలాలి,షేక్ బుడెన్,మొరిశెట్టి సాంబశివరావు సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మందపాటి రవీందర్ రెడ్డి,దూదిపాల రాంబాబు కమల్ కన్సల్టెన్సీ మహ్మద్ షాకీర్, సయ్యద్ ఖలీల్, షేక్ ఇబ్రహీం వలీ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు...






# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా!




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 27:**సత్తుపల్లి,మార్చి27, మన ప్రజాప్రతినిధి న్యూస్:- గురువారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచులకు అధికారంలో వున్నప్పటి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదారాబాద్ వెళ్లకుండా ఖమ్మంజిల్లా కల్లూరు పట్టణ పోలీసులు మాజీసర్పంచులను అరెస్ట్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా గౌరవ మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచులను శాంతియుత పోరాటానికి హైదారాబాద్ వెళ్లకుండా అరెస్టులు చేయించడం హేయమైన చర్య అని మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్ అన్నారు.అరెస్టయిన వారిలో కప్పలబంధం గ్రామ మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్,బత్తులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శీలం పుల్లారెడ్డి,చంద్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్,యజ్ఞనారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ,ఎర్రబోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ తదితరులు వున్నారు.ం

# ఆకస్మితి తనిఖీలు నిర్వహించిన కమిషనర్ నాగమణి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :**దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని సంతోష్ దాబా మరియు భిర్యాని కబాబ్ హొటల్స్ను మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖి చేయడము జరిగింది.తనిఖి నిర్వహిస్తుండగా పాడైపోయిన కుళ్ళిన ఆహారం, వంట సరుకులు, కుళ్లిన కూరగాయలు, కుళ్లిన మాంసం, లేబుల్ లేని వస్తువులు, గోదుమ పిండి, మైదా వంటి వాటిల్లో పురుగులు, అపరిశుభ్రంగా ఉండే వంట గదులను గుర్తించారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి, సంతోష్ దాబాకు రూ.4000/- జరిమానా మరియు భిర్యాని కబాబ్ హొటల్ నీటిగాలేని కారణంచేత రూ.1000/-జరిమానా విధించారు.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి,ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హొక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది.యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి.యుబారి కింగ్ పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్పీస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.